క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ


నోట్‌బుక్స్ అందజేస్తున్న అయ్యప్పాచార్యులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు స్థానిక మాజీ వార్డు సభ్యుడు పరాశరం అయ్యప్పాచార్యులు బుధవారం బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్పాచార్యులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగలక్ష్మి, లక్ష్మీకుమారి, ప్రభావతి, అనురాధ, దాసరి కుమారి, మంగమ్మ, ఆశా వలంటీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న యరగాని నాగన్న, నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఇటీవల చనిపోయిన పార్‌బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు (ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘం), డ్రైవర్ తురక కొండలు కుటుంబానికి ఆ యూనియన్ నాయకులు, కార్మికులు బుధవారం రూ.63 వేల ఆర్థికసాయాన్ని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ చేతుల మీదుగా అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ, సీఐటీయూ నాయకులు పచ్చిపాల ఉపేందర్, పర్వతాలు, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య, సల్వాది సైదులు, చింతకాయల రాము, మేకపోతుల వీరబాబు, సుబ్బారావు, బాలకృష్ణ, బండ వెంకటరెడ్డి, మామిడి వీరబాబు, కనకయ్య పాల్గొన్నారు.

ఈద్గాకు స్థలం కేటాయించొద్దని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాత నేరేడుచర్ల వాసులు

నేరేడుచర్ల : పాత నేరేడుచర్లలో ఈద్గాకు స్థలం కేటాయించవద్దని బుధవారం తహసీల్దార్ కమలాకర్‌కు ఆ కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత నేరేడుచర్ల ప్రజలు మాట్లాడుతూ.. పాత నేరేడుచర్లలోని 633 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని నిరుపేదల నివాస స్థలాలు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు నిర్మించేందుకు కేటాయించాలని కోరారు. ఆ స్థలంలో గత 50 ఏళ్లుగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యడవల్లి నర్సిరెడ్డి, పంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, పూర్ణచంద్‌రావు, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, అమృతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అనిత, లీలమ్మ, విజయ, సుజాత, కోటమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

గోర్ బంజారా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

మఠంపల్లి : గిరిజనుల హక్కుల సాధనకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జూలై 1న నిర్వహించే గోర్ బంజారా జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు నాగేశ్వరరావునాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజనుల గోర్ బోలీని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్యానాయక్ ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలి పారు. ఈ సమ్మేళనానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు హాజరవుతున్నట్లు తెలిపారు. గిరిజన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు తరలిరావాలని కోరారు. సంఘం సీనియర్ నాయకులు బానోతు వెంకట్రామ్‌నా యక్, మండల అధ్యక్షుడు భూక్యా రవినాయక్, నాయకులు మట్టపల్లినాయక్, గోవింద్‌నాయక్ ఉన్నారు.

వైభవంగా నారసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో బుధవారం శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పూజలు, పంచామృతాభిషేకం జరిపారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోల మహోత్సవం చేపట్టి కల్యాణతంతు నిర్వహించారు. ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం


కోదాడ : డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి


కోదాడ : చెస్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : కోదాడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన చివరి సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే నియోజకవర్గంలోని రోడ్లు, ఎత్తిపోతల పథకాలు, మున్సిపాలిటీ అభివృద్ధికి, బ్రిడ్జిల పనులకు దాదాపుగా నాలుగు వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గ్రామాల్లో సమస్యలను అధికారులు పార్టీలకతీతంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి కింద అమలు అయ్యే పథకాలను ప్రజలకు తెలపాలని ఏపీఎంను ఆదేశించారు. కాగా, విద్యుత్, పాఠశాలలు, వ్యవసాయం, మౌలిక వసతులు, పొదుపు సంఘాల సమస్యలను కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు సభ దృష్టికి తీసుకెళ్లగా ఆయా శాఖల అధికారులు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, వైస్ ఎంపీపీ లిక్కి గుర్వమ్మ, తహసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ రాంచందర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న, పీఏసీఎస్ చైర్మన్‌లు ఓ.శ్రీనివాసరెడ్డి, నంబూరి సూర్యం, కొత్త రఘుపతి, నలజాల శ్రీనివాసరావు, అధికారులు రజిని, నాగేంద్రబాబు, సలీంషరీఫ్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

కోదాడ : యువత జీవితాలను చిత్తు చేస్తున్న మత్తు పదార్థాలు, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఆమె ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. మత్తు పదార్థాల విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ర్యాలీ అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ కృష్ణకుమారి, కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి, సీఐలు రాము, రజితారెడ్డి, డాక్టర్ సుబ్బారావు, రామారావు, బషీర్, ప్రభాకర్‌రెడ్డి, కేఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేకల అభినవ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

చిరుప్రాయంలో ప్రపంచఖ్యాతి గాంచిన దివంగత ఏసియాడ్ చాంపియన్ మేకల అభినవ్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కోరారు. బుధవారం కోదాడ నయానగర్‌లో మేకల అభినవ్ వీధిలో ఏర్పాటు చేసిన అభినవ్ ఆర్చ్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చెస్ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. అభినవ్ అకాల మరణం కోదాడ ప్రాంతానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమాల్లో అభినవ్ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, సామినేని ప్రమీల, మల్లెల రాణి, కృష్ణకుమారి, జుట్టుకొండ సత్యనారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, కరుణాకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి గణేష్, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా

చిలుకూరు : కోదాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. బుధవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి అత్యధిక నిధులు తీసుకొచ్చి మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులు తమ శాఖల నివేదికలు చదివి వినిపించగా, అన్ని శాఖలపై ఎమ్మెల్యే సమగ్ర విశ్లేషణ చేశారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోవడంతో మండల సమాఖ్య ఏపీఎం దుర్గా ప్రసాద్‌పై మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నివేదికలో తప్పులు ఉన్నాయని, అధికారికంగా ఇచ్చే నివేదికలో తప్పులు ఉంటే ఎలా అని ఏపీఓ నిర్మలను ప్రశ్నించారు. నివేదికలు సరిగా ఇవ్వాలని సూచించారు. కాగా, గ్రామాల్లో అర్హత కలిగిన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు ఎమ్మెల్యేను కోరారు. లింక్ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రావడం లేదని, బస్సు వచ్చేలా చూడాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య కోరారు. ఎమ్మెల్యే స్పందించి అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని, బస్సులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

చిలుకూరులో రూ.48 లక్షలతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే పద్మావతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చిలుకూరు ఆనంద్ పాల సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని పలువురు రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం చిలుకూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాత, ఆలయ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లును సన్మానించారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


చిలుకూరులో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి


చిలుకూరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


కోదాడరూరల్ : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో గల శ్రీగోదా పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం శ్రీగోదా పద్మావతి వేంకటేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదుర్కోలు అనంతరం స్వామి అమ్మవార్లను పట్టు పీతాంబరాలతో అలంకరించి కల్యాణ వేదికపై ఆశీనులను గావించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ తదుపరి జీలకర బెల్లం, మాంగళ్య సూత్ర ధారణ, తలంబ్రాలు అనంతరం పూల బంతులాట తదితర కల్యాణ ఘట్టాలను పూజారుల వేదమంత్రోచ్చారణ సాక్షిగా మంగళవాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మూర్తి కుంభారాధన, నిత్యహోమం, నిత్య పూర్ణాహుతి, బలి ప్రధానం గావించారు. తిరువీధుల్లో శ్రీ స్వామివారి గరుడ వాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ పాలక వర్గం పి.నారాయణరెడ్డి, బి.వెంకట్‌నారాయణగౌడ్, టి.రంగారెడ్డి, డి.రవీందర్‌రెడ్డి, ఎం.నర్సిరెడ్డి, సీహెచ్.ఆనంద్, ఆదినారాయణ, శంకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, జయప్రద, నాగేశ్వరరావు, మల్లికార్జున్, పి.నరసింహారావు, శంకర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.


కల్యాణ తంతులో భాగంగా జిలకరబెల్లం చూపుతున్న పూజారులు


స్వామివారి గరుడ వాహన సేవ నిర్వహిస్తున్న పూజారులు, భక్తులు

అయ్యప్ప ఆలయ త్రయోదశ వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెంలో గల శ్రీహరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ త్రయోదశ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు రాయప్రోలు భద్రయ్య శర్మ, శ్రీరామయ్యశర్మ, ఉపేందర్‌శర్మ, పవన్‌కుమార్‌శర్మ, ప్రణయ్‌శర్మ, అనిల్‌కుమార్‌శర్మలు వేదమంత్రోత్సవాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, మామిడి తోరణాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనము, దీక్షాధారణ, రక్షాబంధనము, పంచగవ్యప్రాసనము, స్వామివారికి మహన్యాస పూర్వకంగా రుద్రాభిషేకం, వాస్తు హోమం, మహాపూర్ణాహుతి, స్వామివారికి విశేష పుష్పాలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అధ్యక్షుడు అమరగాని బక్కయ్య–నారాయణమ్మ దంపతుల చేతుల మీదుగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

మాదిగ దండోరా రజతోత్సవ కరపత్రం ఆవిష్కరణ

కోదాడరూరల్ : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వచ్చే నెల 7న నిర్వహించబోయే మాదిగ, మాదిగ ఉప కులాల దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబుమాదిగ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో రజోత్సవ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని, జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామిమాదిగ, పిడమర్తి బాబు, ప్రసాద్, నాగేశ్వరరావు, వినయ్, ప్రభు, చంటి, సిసింద్రి, తిరుపతి తదితరులు ఉన్నారు.


కోదాడరూరల్ : కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రామాలయ వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న గ్రామస్తులు

గరిడేపల్లి : మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నవమ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, శ్రీసీతారామచంద్రస్వామికి పంచామృతాభిషేకం, అర్చన, అలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, దేవమంగళశర్మ, యోగేంద్రచార్యులు, రాజారాం పాల్గొన్నారు.

స్థల దాతలకు సన్మానం


స్థల దాతలను సన్మానిస్తున్న గ్రామస్తులు

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో పల్లె దవాఖాన నిర్మాణానికి కంభంపాటి గాంధీ–కోటిరత్నమ్మ, కంభంపాటి వెంకటరమణ– స్వప్న, కంభంపాటి శ్రీనివాస్– లక్ష్మీశైలజ దంపతులు, పశువైద్యశాల నిర్మాణానికి కొల్లు విద్యాసాగర్–పద్మావతి, నున్నా సత్యనారాయణ– లక్ష్మీకాంతమ్మ దంపతులు స్థలం ఇచ్చారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో స్థలాల దాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, చెనగాని సాంబయ్య, ఎలుగురి నర్సింహారావు, రామయ్య, కోటయ్య, సీతారాములు, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

‘మైహోం’లో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ హెడ్ శ్రీనివాసరావు, పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్ సింగ్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీవాత్సవ, డీజీఎం వేణుబాబు, జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, సేఫ్టీ డీజీఎం సూర్యనారాయణ, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్



హుజూర్‌నగర్ : విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జడ్జి జిట్టా శ్యాంకుమార్


కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శ్యాంసుందర్

హుజూర్‌నగర్ : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల కాలంలో దేశంలో గంజాయి రవాణా ఎక్కువైనట్లు మీడియా ద్వారా తెలుస్తుందని ఇది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదసూచిక అని ఆందోళన వ్యక్తం చేశారు. భావి భారత పౌరులైన విద్యార్థులు మాదక ద్రవ్యాల రవాణా, అమ్మకం, కొనుగోళ్లను అడ్డుకోవాలన్నారు. మాదకద్రవ్యాల కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి జైలు నుంచి బయటకు రావడం కష్టమని, నేరం రుజువైతే శిక్ష కఠినంగా ఉంటుందని వివరించారు. తమ తల్లిదండ్రులు తనను, తన సోదరుడిని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే చేర్పించారని తాము శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డామని జడ్జి పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదవటం చిన్నతనంగా భావించవద్దని సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివి ప్రయోజకులు అయ్యారని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు సైదులు, బి.శంకర్ నాయక్, సైదా హుస్సేన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీడీఎస్ ప్రసాద్, సీఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య, పారా లీగల్ వలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత : జడ్జి శ్యాంసుందర్

కోదాడరూరల్ : మాదకద్రవ్యాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాంసుందర్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలోని ఎస్వీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు బానిసలైతే శరీరం శక్తిని కోల్పోయి అనారోగ్యం పాలవుతారని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రాంరెడ్డి, ప్రిన్సిపాల్ ముత్తినేని సైదేశ్వరరావు, న్యాయవాదులు ఉన్నారు.

మత్తులో యువత చిత్తు కావద్దు

మోతె : మత్తు పదార్థాలకు బానిసై యువత తమ విలువైన జీవితాలను చిత్తు చేసుకోవద్దని మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మోతె మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల తమ విలువైన ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆర్థికంగా నష్టపోతారన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాలను రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాదవేందర్‌రెడ్డి, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ కమలమ్మ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సామాజిక కార్యకర్తలు పల్లెల రాము, లక్ష్మణ్, బొడ్డు సొలయ్య పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను అరికట్టాలి

హుజూర్‌నగర్ : యువత బంగారు భవిష్యత్‌ను నిర్వీర్యం చేసే మాదకద్రవ్యాలను అరికట్టాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వీడీఎస్ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో యువతకు నష్టం

నడిగూడెం : మాదక ద్రవ్యాలతో యువతకు తీవ్ర నష్టం జరుగుతుందని స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య, అధ్యాపకులు పిచ్చిరెడ్డి, శ్రీధర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

నేరేడుచర్ల : మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు నిర్మూలనకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిస అయితే బంగారు భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మునగాల : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్ కోరారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఎంతోమంది జీవితాలు నిర్వీర్యమవుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలు సేవించిన, కలిగి ఉన్న చట్టప్రకారం నేరం అవుతుందని హెచ్చరించారు. ముందుగా మునగాలలో వైద్యసిబ్బందితో కలిసి వారు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి, ఏఎస్ఐ టి.నాగేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారులు పి.రవీందర్, పూజ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అంబేద్కర్, ప్రసన్న కుమారి పాల్గొన్నారు.


మునగాల : మోడల్‌స్కూల్‌లో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్


మోతె : మాట్లాడుతున్న డాక్టర్ నాగరాజు


హుజూర్‌నగర్ : కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు


నడిగూడెంలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ అజయ్‌కుమార్


నేరేడుచర్ల : ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు